Name : ............................................................................................ Section : .............. Roll No : ............................

C - 13

*Government*
Telugu Reader – 5

# HALF-YEARLY EXAMINATIONS
## (SUMMATIVE ASSESSMENT - II)

**Telugu**

**Class : 5** **Time : 2½ Hours**

***Syllabus***
Lessons : 1 – 14

School Stamp

| విద్యా ప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

**I. వినడం, ఆలోచించి చెప్పడం.**

**1. క్రింది చిత్రం చూడండి. ప్రశ్నలకు ఒక్కమాటలో జవాబులు చెప్పండి.**



**ప్రశ్నలు :**

1) చిత్రంలో ఏమేమి ఉన్నాయి ? వీటిని ఎక్కడెక్కడ చూశారు ?

2) మీకు ఇష్టమైన పక్షి గురించి చెప్పండి.

3) రంగు రంగుల పక్షులను చూస్తుంటే మీకు ఏమనిపిస్తుంది ?

**2. క్రింది ప్రశ్నలకు ఆలోచించి జవాబులు చెప్పండి.**

1) మీకు తెలిసిన కొన్ని పండుగల పేర్లు చెప్పండి. అవి ఎప్పుడు జరుపుకుంటారో చెప్పండి.

2) పరంధామయ్య ఎలాంటివాడు ? ఆయనలాంటి వాళ్ళ గురించి మీకు తెలుసా ? వాళ్ళ గురించి చెప్పండి.

3) జ్యోత్స్నలాంటి వాళ్ళను చూచినప్పుడు మీకేమనిపిస్తుందో చెప్పండి.

**II. ధారాళంగా చదవడం - అర్థం చేసుకొని చెప్పడం. వ్రాయడం.**

**1. క్రింది పేరాను చదవండి. వీలైనన్ని ప్రశ్నలను తయారుచేయండి.**

ప్రకృతిలో అందమైనవి పువ్వులు. వాటికి సరిజోడి అన్నట్లు రంగురంగుల్లో సీతాకోకచిలుకలు అలరిస్తాయి. సీతాకోకచిలుకలు పచ్చదనం ఉన్న చోటనే మనుగడ సాగిస్తాయి. సీతాకోకచిలుకలకు రుచిచూసే అవయవ నిర్మాణం కాళ్లలో ఉంటుంది. ఇవి పువ్వులపై వాలి మకరందాన్ని పీల్చుకుంటాయి. సీతాకోకచిలుకలు ప్రధానంగా గులాబీ, ఎరుపు, పసుపు రంగుల్లో ఉండే పూలకు ఆకర్షితమవుతాయి. ప్రపంచంలో మొత్తం ఇరవైఐదువేల

రకాల సీతాకోకచిలుకలు ఉన్నాయి. మన దేశంలో పదిహేనువందల రకాలు, మన రాష్ట్రంలో రెండువందల రకాలు ఉన్నాయి. మన దేశంలో విభిన్న రకాల శీతోష్ణస్థితులు ఉండడం వల్ల వివిధ రంగుల్లో, వివిధ పరిమాణాలలో సీతాకోకచిలుకలు దర్శనమిస్తాయి.

**2. 'అన్నం' అనే పాఠం ఆధారంగా వరి పండించే విధానాన్ని గురించి వ్రాయండి.**

**3. క్రింది వాక్యాలు చదవండి. పాఠం ఆధారంగా సరైన వాటికి '✓' గుర్తు పెట్టండి. తప్పుగా ఉన్నవాటికి 'X' గుర్తు పెట్టండి.**

1) జ్యోత్స్న లేఖ రాసింది. ( )

2) పట్టుదల, ఆత్మవిశ్వాసానికి మారుపేరు జ్యోత్స్న. ( )

3) కాళ్ళు కదపలేక జ్యోత్స్న బాధపడేది. ( )

**III. ఆలోచించి సొంతమాటల్లో వ్రాయడం. (స్వీయరచన)**

**1. క్రింది లఘు ప్రశ్నలలో మూడింటికి రెండు లేక మూడు వాక్యాలలో జవాబులు వ్రాయండి.**

1) మనం స్వాతంత్ర్య యోధులను స్మరించాలని కవి అన్నాడు కదా ! ఎందుకు ?

2) కనుమ పండుగ రోజున ప్రజలు ఏమి చేస్తారు ?

3) వరిచేలో కలుపు మొక్కలు తీయకపోతే ఏం జరుగుతుంది ?

4) ప్రతిదేశానికి ఒక జెండా ఉంటుంది కదా ! దీని ప్రాధాన్యం ఏమిటి ?

5) శివయ్యను సమర్థిస్తూ ఊరి పెద్ద ఇచ్చిన తీర్పు సరైందేనా ? ఎందుకు ?

6) నేటి విద్యార్థులు అనుకున్నవి సాధించాలంటే వాళ్ళకు ఎటువంటి లక్షణాలు ఉండాలి ?

**2. క్రింది వ్యాసరూప ప్రశ్నలలో రెండింటికి పది వాక్యాల్లో జవాబులు వ్రాయండి.**

1) సౌజన్య గురించి సొంతమాటల్లో వ్రాయండి.

2) ఎగ్జిబిషన్ (ప్రదర్శన) ఒక అద్భుత ప్రపంచం. ఎందుకో వ్రాయండి.

3) సంక్రాంతి ప్రాధాన్యతను మీ సొంతమాటల్లో వ్రాయండి.

4) వరి పండించే విధానాన్ని మీ సొంతమాటల్లో వ్రాయండి.

**IV. పదజాలం.**

**1. ఎడమవైపు ఉన్న క్రింది వాక్యాలు చదవండి. వాటికి సంబంధించిన పదాలు కుడివైపున ఉన్నాయి. జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1) చెవులు కొరుక్కోవడం | ( ) | మాటకారి |
| 2) మరీ ఎక్కువగా మాట్లాడేవారు | ( ) | వక్త |
| 3) అనర్గళంగా మాట్లాడేవారు | ( ) | ఎగతాళి |
| 4) తక్కువగా మాట్లాడేవారు | ( ) | వాగుడుకాయ |
| 5) హేళన చేయడం | ( ) | గొప్పలు చెప్పుకోవడం |
| 6) తన గురించి ఎక్కువ చేసి చెప్పుకోవడం | ( ) | చిలక పలుకులు |
| 7) మాటలతో ఎదుటి వారిని బోల్తా కొట్టించడం | ( ) | మితభాషి |
| 8) ముద్దు ముద్దుమాటలు | ( ) | గుసగుసలాడు |

**2. క్రింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు వ్రాయండి.**

1) రుసరుసలాడు : ________________

2) కాలికి బుద్ధి చెప్పు : ________________

3) నిప్పులు చెరుగు : ________________

**3. క్రింది గళ్ళలో పండుగల పేర్లను గుర్తించండి. ఒక్కొక్క పండుగతో ఒక వాక్యం వ్రాయండి. అట్లాగే విభిన్న మతాలవారు జరుపుకునే పండుగల పేర్లు వచ్చేలా ఒక మంచి వాక్యం తయారుచేయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ద | క్రా | వి | ది | మ | పా |
| హో | య | జా | ళి | ద్ | తి |
| దీ | చ | స | గా | క్రి | క |
| రం | ఉ | న్ | బ | న | క్రీ |
| సం | వ | నా | స్ | ష్ట | రా |

**4. క్రింది పదాలకు వచనం మార్చి వాటిని సొంతవాక్యాలలో ఉపయోగించి వ్రాయండి.**

1) జెండా : ________________

2) గ్రంథము : ________________

3) నేత : ________________

4) దేశం : ________________

## V. సృజనాత్మకత.

**క్రింది వానిలో ఒకదాని గురించి వ్రాయండి.**

1) సౌజన్య పుట్టిన రోజునాడు ఆమె మిత్రులు గ్రీటింగ్ కార్డులు ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు కదా ! పండుగ, మీ మిత్రుల పుట్టినరోజు సందర్భంగా గ్రీటింగ్ కార్డు తయారుచేయండి. వాళ్ళకు ఇవ్వండి. వాళ్ళేమన్నారో చెప్పండి.

2) అన్నాన్నే కాకుండా ఏ ఆహారపదార్థాలు వృథా చేయకూడదు. ఈ విషయాన్ని తెలియచేసేలా నినాదాలు వ్రాయండి.

3) దేశభక్తిని పెంపొందించే నినాదాలు వ్రాయండి.

## VI. ప్రశంస.

**క్రింది వానిలో ఒకదాని గురించి వ్రాయండి.**

1) పండుగలను బంధువులు, స్నేహితులతో కలిసి జరుపుకుంటే బాగుంటుందని తెలియజేస్తూ మీ మిత్రునికి ఒక లేఖ వ్రాయండి.

2) నీడనిచ్చే చెట్ల పేర్లు వ్రాయండి. వాటిని ఇతర భాషల్లో ఏమని పిలుస్తారో తెలుసుకొని వ్రాయండి.

**VII. భాషాంశాలు.**

**1. క్రింది పట్టిక ఆధారంగా క్రియారహిత వాక్యాలను వ్రాయండి.**

| | | |
|---|---|---|
| పాపయ్య | మంచి | మాటకారి |
| జ్యోతి | భలే | పిసినారి |
| శివయ్య | చాలా | కవి |
| వాల్మీకి | తియ్యనైన | పండు |
| మామిడి | తోక | బెత్తెడు |
| గొర్రె | గొప్ప | చురుకైనది |

అ) ____________________ ఈ) ____________________

ఆ) ____________________ ఉ) ____________________

ఇ) ____________________ ఊ) ____________________

**2. క్రింది క్రియా పదాల ఆధారంగా సంశ్లిష్ట వాక్యాలు వ్రాయండి.**

1) పడి – మొలకెత్తాయి : ____________________

2) కోసి – అల్లింది : ____________________

3) తెచ్చి – పరిచారు : ____________________

**3. క్రింది వాక్యాలను చదవండి. వాటిలోని పదాలలో కర్త, కర్మ, క్రియలను గుర్తించి పట్టికను పూరించండి.**

1) విద్యార్థులు ఊరేగింపులు నిర్వహిస్తున్నారు.

2) తాతయ్య నేహాను సర్కసుకు తీసుకొని వెళ్ళాడు.

3) లాల్‌బహదూర్ శాస్త్రి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాడు.

4) కవిత గేయాన్ని వ్రాసింది.

| | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|
| 1) | | | |
| 2) | | | |
| 3) | | | |
| 4) | | | |

**4. క్రింది వాక్యాలను ప్రశ్నార్థక వాక్యాలుగా మార్చి వ్రాయండి.**

1) లక్ష్మణ్ మొక్కలు నాటాడు.

జ. ____________________

2) రాజుగారు పండితులను సత్కరించారు.

జ. ____________________

3) దివ్య ఎలుక వీరుడు కథ చదువుచున్నది.

జ. ____________________

★★★